చైన్ స్నాచర్ అరెస్ట్

మన్సూరాబాద్, జనవరి 10: మహిళల మెడలో నుంచి బంగారు ఆభరణాలను అపహరిస్తున్న చైన్ స్నాచర్‌ను ఎల్బీనగర్ సీసీఎస్ పోలీసుల సహకారంతో నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ. 6 లక్షల విలువైన మారుతి స్విఫ్ట్ కారు, హోండా యాక్టివా, గోల్డ్ చైన్, రెండు సెల్‌ఫోన్లు, రూ. 1 లక్ష నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన చెవుల ప్రశాంత్‌కుమార్ అలియాస్ ప్రశాంత్ (28) ఉద్యోగం కోసం 2018లో నగరానికి వచ్చాడు. ప్రస్తుతం ఎల్బీనగర్‌లోని ఇండోర్ స్టేడియం, మెట్రో పార్కింగ్ సమీపంలో ఉంటున్నాడు. మద్యానికి బానిసయ్యాడు. తన కోరికలను తీర్చుకునేందుకు దొంగతనాలు మొదలుపెట్టాడు. ఈనెల 8న మధ్యాహ్నం నాగోల్, జైపురికాలనీకి చెందిన జమండ్ల పద్మ అనే వృద్ధురాలి మెడలోని 3.6 తులాల గొలుసు, 2.5 తులాల నానును అపహరించుకుపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. నాగోల్ చౌరస్తాలో బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా.. స్విఫ్ట్ కారులో వచ్చిన ప్రశాంత్ కదలికలు అనుమానాస్పదంగా కనిపించాయి. ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. వృద్ధురాలి మెడలో నుంచి బంగారు ఆభరణాలను దోచుకెళ్లిన కేసు మిస్టరీ వీడింది. ఈ కేసుతో పాటు హయత్‌నగర్ పీఎస్ పరిధిలో చేసిన మరో చోరీ కూడా బయటపడింది. నిందితుడైన ప్రశాంత్‌ను పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి దీప దాస్ మున్షీని బుధవారం నవాబ్ మీర్ నజాఫ్ అలీఖాన్ మనవడు ఏడో నిజాం హెచ్‌ఈహెచ్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎస్‌బీఐ మేనేజర్ అధికార దుర్వినియోగం

వివిధ పద్ధతుల ద్వారా రూ. 4.75 కోట్ల దారి మళ్లింపు

ఆడిటింగ్‌లో వెలుగు చూసిన అక్రమాలు

సనత్‌నగర్ పీఎస్‌లో కేసు నమోదు

అమీర్‌పేట, జనవరి 10 : సనత్‌నగర్ ఎస్‌బీఐ పూర్వ మేనేజర్ రూ. 4.75 కోట్ల నిధులను అనధికారిక లావాదేవీల ద్వారా దారి మళ్లించినట్టు బ్యాంకు అధికారులు ఆడిటింగ్‌లో గుర్తించారు. ఈ ఘటనపై ఎస్‌బీఐ సనత్‌నగర్ తాజా మేనేజర్ రామచంద్ర రాఘవేంద్ర ప్రసాద్ సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో సనత్‌నగర్ ఎస్‌బీఐ మేనేజర్‌గా కార్తీక్‌రాయ్ కొనసాగారు. 20 జూన్ 2020 నుంచి 16 జూన్ 2023 మధ్య కాలంలో అనధికార లావాదేవీలను నిర్వహించారు. ఈ లావాదేవీలను గుర్తించినట్టు తాజా మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు ద్వారా రుణాలు పొందిన ఖాతాదారులకు మీ రుణాలు రద్దు చేస్తామని చెప్పి.. మళ్లీ రుణాలు మంజూరు చేశారు. అయితే, మేనేజర్ చెప్పిన ప్రకారం రుణాలు రాకపోగా, ఖాతాదారులకు తెలియకుండా మంజూరు చేసిన రుణాలను 3వ పార్టీ ఖాతాలకు మళ్లించారు. తాము మోసపోయిన విషయాన్ని గ్రహించిన ఖాతాదారులు మేనేజర్ కార్తీక్ రాయ్‌ను నిలదీయగా, ఇందుకు సాంకేతిక కారణాలను చూపి అప్పట్లో వారిని శాంతింపజేశారు. జరిగిన తప్పిదానికి తానే ఈఎంఐలు చెల్లిస్తానని హామీ కూడా ఇచ్చారు. మేనేజర్‌గా తనకు అవకాశం ఉన్న కార్యకలాపాల ద్వారా మొత్తం రూ. 4,75,98,979 లను దారి మళ్లించినట్టు బ్యాంకు మేనేజర్ రామచంద్ర రాఘవేంద్ర ప్రసాద్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ ఎ. పురేందర్‌రెడ్డి తెలిపారు.

గోడను గుద్ది.. పక్కకు ఒరిగి

చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన భారీ ప్రమాదం

డెడ్ ఎండ్ వాల్‌ను ఢీ కొట్టడంతో స్వల్పంగా పట్టాలు తప్పిన 3 బోగీలు

ఆరుగురు ప్రయాణికులకు స్వల్పగాయాలు

వెంటనే స్పందించిన రైల్వే అధికారులు

దెబ్బతిన్న రైల్వే ట్రాకులకు మరమ్మతులు

సికింద్రాబాద్, జనవరి 10 (నమస్తే తెలంగాణ) : నాంపల్లి రైల్వే స్టేషన్‌లో భారీ ప్రమాదం తప్పింది. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు రైల్వే స్టేషన్‌లో ప్రమాదానికి గురైంది. దీంతో మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. బుధవారం ఉదయం 8.45 గంటలకు తాంబరం- హైదరాబాద్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలు (12759) నాంపల్లి స్టేషన్‌లోని 5వ నంబర్ ప్లాట్‌ఫామ్‌కు నెమ్మదిగా వస్తూ.. డెడ్ ఎండ్ ఉన్న గోడను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలులోని ఎస్2, ఎస్3, ఎస్6 బోగీలు అదుపుతప్పి పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు గాయపడ్డారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో లాలాగూడలోని సెంట్రల్ రైల్వే ఆస్పత్రికి చేర్పించి, వారికి తగిన వైద్య సహాయం అందించారు. ఈ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేసిన కొందరు ప్రయాణికులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దిగారు. మిగిలిన ప్రయాణికులతో నాంపల్లి రైల్వే స్టేషన్‌కు వచ్చిన సమయంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ప్లాట్‌ఫాం ఒకటి నుంచి రాకపోకలు సాగించాల్సిన పలు రైళ్లను ఇతర ప్లాట్‌ఫాంల మీదుగా మళ్లించారు. అలాగే, నాంపల్లి స్టేషన్ నుంచి మేడ్చల్‌కు రాకపోకలు సాగించాల్సిన ఎంఎంటీఎస్ లోకల్ రైళ్లను మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేశారు. ఆ తర్వాత యథావిధిగా ఎంఎంటీఎస్‌ను నడిపించారు.

డ్రైవర్ల నిర్లక్ష్యం..

ప్రమాదానికి గురైన చార్మినార్ ఎక్స్‌ప్రెస్‌లో దీపక్‌రావు, వెంకటేశ్వర్లు డ్రైవర్లు విధుల నిర్వర్తిస్తున్నారు. వీరి నిర్లక్ష్యం, ఆలసత్వం కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లుగా రైల్వే అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు కూడా గాయాలయ్యాయి. రైల్వే శాఖ ఉన్నతాధికారులతో పాటు రైల్వే భద్రతా విభాగం అడిషనల్ డీజీపీ మహేశ్ భగవత్, ఎస్పీ షేక్ సలీమా, డీఎస్పీ నర్సయ్య, ఆర్పీఎఫ్ సీఐ ఏ. శ్రీనివాస్ తమ సిబ్బందితో స్టేషన్ ఆవరణలో భద్రతను పర్యవేక్షించారు. అయితే, రైలు అతి వేగంగా ప్రయాణించి ఉంటే.. బోగీలన్నీ పట్టాలు తప్పేవని, పెద్ద ప్రమాదం జరిగేదని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ ధనంజయులు ఆధ్వర్యంలో రైల్వే అధికారుల బృందం వెంటనే ప్రమాదానికి గురైన ట్రాకుల పునరుద్ధరణ చర్యలు చేపట్టింది. ప్రమాదానికి గురైన బోగీలను రిరైలింగ్ చేశారు. ఆ వెంటనే బోగీలను క్లియర్ చేశారు. సాధారణ రైళ్ల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు జరుగలేదని, నాంపల్లి రైల్వే స్టేషన్ నుంచి సమయం ప్రకారమే రైళ్ల రాకపోకలు కొనసాగాయని బుధవారం రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై దక్షిణ మధ్య రైల్వే సేఫ్టీ కమిషనర్ విచారణ చేస్తారని తెలిపారు.

ఓటీపీ చెప్పింది.. 24 వేలు పోగొట్టుకున్నది

బంజారాహిల్స్, జనవరి 10: మన మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఎవ్వరికీ చెప్పొద్దన్న విషయాన్ని మరిచిపోయిన ఓ యువతి నిండా మునిగిపోయింది. క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామనగానే ఆశపడిన ఆమె నేరగాళ్ల మాటలు నమ్మి మోసపోయింది. బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని సయ్యద్‌నగర్‌లో నివాసముంటున్న అర్షియా బేగం ఫిజియో థెరపిస్టుగా పనిచేస్తున్నారు. ఆమెకు ఇటీవల ఓ యువతి ఫోన్‌చేసి.. తాను ఆర్ బీ ఎల్ బ్యాంకు నుంచి కాల్ చేస్తున్నానని, 24 గంటల్లోగా క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని నమ్మించింది. దీంతో క్రెడిట్ కార్డు వివరాలను పంపించగా.. అప్రూవ్ చేసేందుకు ఓటీపీ నంబర్ వస్తుందని, ఓటీపీ చెప్పాలని యువతి సూచించింది. ఆమె మాటలు నమ్మిన అర్షియా బేగం ఓటీపీ నంబర్ పంపించగానే.. ఆమె బ్యాంక్ అకౌంట్ నుంచి రూ. 24,480 డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సుప్రీం కోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలి

దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధా నాగేందర్

కవాడిగూడ, జనవరి 10: దక్షిణాది హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు రీజినల్ బెంచ్‌ను ఏర్పాటు చేయాలని దక్షిణ భారత అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు సుధా నాగేందర్ డిమాండ్ చేశారు. నగరానికి వచ్చిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ సుశీల్ కుమార్ మోదీ, సభ్యులు ఎంపీ వివేక్ కె. టంకను బుధవారం కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు సుధా నాగేందర్ తెలిపారు. హైదరాబాద్‌లో సుప్రీం కోర్టు రీజినల్ బెంచ్ ఏర్పాటు చేస్తే దక్షిణాదిలోని తెలంగాణతో పాటు ఏపీ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి, గోవా రాష్ట్రాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సతీశ్ కుమార్, రాజ్‌కుమార్, ఆకుల శంకరమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడికి యత్నం..

బేగంపేట, జనవరి 10: బాలికపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై బేగంపేట పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బేగంపేట ప్రకాశ్‌నగర్‌కు చెందిన బాలిక (9) ఈ నెల 7న సాయంత్రం ఇంటి ఎదుట ఆడుకుంటుండగా ఓ వ్యక్తి అటుగా వచ్చాడు. బాలిక ఒంటరిగా కనిపించగా.. దగ్గరికి వెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. భయంతో ఆ బాలిక పరుగున వెళ్లి కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలిపింది. దీంతో వారు బాలిక ఆడుకున్న పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా అందులో బీహార్ రాష్ట్రానికి చెందిన జితేందర్ (28) బాలిక పట్ల అమానుషంగా ప్రవర్తించినట్టు గుర్తించారు. నిందితుడు స్థానికంగా సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. నిందితుడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

ఆ ఉద్యోగులను తెలంగాణకు రప్పించండి

రవీంద్రభారతి, జనవరి 10: ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న తెలంగాణ ప్రాంత ప్రభుత్వ ఉద్యోగులను తిరిగి తెలంగాణ రాష్ట్రానికి తీసుకురావాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ.. అక్కడ పనిచేస్తున్న 636 మంది తెలంగాణ ఉద్యోగులు ఎన్నో ఇక్కట్లకు గురవుతున్నారని చెప్పారు. ఆంధ్రాలో పనిచేస్తున్న ఉద్యోగుల విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో సతీష్, ప్రసాద్, వెంకట్‌గౌడ్, శివకుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775.
NT-319218

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తిగల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, బిల్డ్, హాస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699.
NT-319310

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999.
NT-313861

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431.
NT-319170

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898.
NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927.
NT-313174

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-319651

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899.
NT-314490

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: నర్మదా పుష్కరం: 29/04, 05/05; ముక్తినాథ్: 28/03, 25/04; కాశీ యాత్ర: 08/02, 13/03, 22/03; చార్‌ధామ్: 12/05, 23/05. సంప్ర: 9908844377.
NT-313867

TOURS & TRAVELS

★06/01/24 - గానుగాపూర్, ఆకల్ కోట, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్ 5 రో॥; *21/01/24 - 8 జ్యోర్లింగాలు, 5 ద్వారకలు 17 రో॥; *29/02/24 - రామేశ్వరం, కన్యాకుమారి 10 రో॥, 22 యా॥. భాస్కరరావు. Ph: 9848486847.
NT-313095

OLD AGE HOME



★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699.
NT-319227

PLOT FOR SALE



★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60000, 40 Feet Road. Ph: 9347768712, 8008007786.
NT-96011

★యాచారం మూల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666.
NT-108

★బెంగుళూరు హైవే కొత్తూరు (నందిగామ) దగ్గర హైవేకి అతి సమీపంలో HMDA అప్రూవల్ గల రన్నింగ్ వెంచర్‌లో ప్లాట్స్ కలవు. సంప్ర: 7799893899.
NT-319177

★Plot for Sale at Bhuvanagiri & Mahaboobnagar HMDA / YTDA / MUDA / Farm Sites. EMI & Bank Loan available. Cont: 9392333567.
NT-313196

★నాగోలుకు దగ్గర ముదిపల్లిలో GHMC పర్మిషన్‌తో G.P. లేఅవుట్‌లో తక్కువ ధరలో గ॥ 18,000/-150, 200 గ॥ E/F, W/F ప్లాట్లు అమ్మకానికి కలవు. లోన్, స్పాట్ రిజి॥, క్లి॥ టైటిల్. 9848396898.
NT-319182

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442.
NT-320379

★180 Sqr. yards Veeranna Gudem, Bontapally, Gummadidala, Sangareddy. Ph: 9652449022, 9848934911.
NT-313966

COMM.FLAT FOR SALE

★Comm. Flat for Sale: MRR Apt., Back Side Venkatadri Theater, Dilsukhnagar, 1st Flr., 1129 Sft., Delux 2BHK, Lift, Car Parking, For Comm. use also. 9550615070.
NT-319153

FLAT FOR SALE



★JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ Vedadri Towers, 2BHK Flat, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ, Nr. లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ 2BHK Flat, 980 Sft., 3rd Flr., No Lift. Ph: 9550615070.
NT-314493

TO-LET

★అబిడ్స్ చిరాగ్-అలీ-లేన్‌లో Residential సింగిల్ రూమ్‌లు, డబుల్ రూమ్‌లు For Rent & లేడీ వంటమనిషి కావలెను & హిమాయత్ నగర్ మెయిన్ రోడ్ బిల్డింగ్ 3rd Floor 2000 Sft. for Rent. Suitable for Office / Restaurants. Ph: 7799222334 / 6304765987 / 8712366000.
NT-319405

WANTED

jobs Apply Now!

★JB Infra Projects Looking for Mktg. Team Leaders (M/F), GM's, AGM's & Lady Telecallers. Pref: Retd., LIC. Salary + Inc. 8522063345.
NT-319013

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948.
NT-313197

CHANGE OF NAME

★I, RAMESH KUMAR JAIN, S/o. Late Dharam Chand Jain, Aged 58 years, Residing at Flat No. 401, Prajay Mall Complex, Gowliguda Chaman, Hyderabad, Telangana-500 012, India, Changed My Name from RAMESH JAIN to RAMESH KUMAR JAIN, vide Affidavit Dated 10/01/2024 sworn before Notary Yella Venu Gopal Rao.
NT-9838

★I, BOUDHY MOHAMMED RUKNUDDIN, S/o. Mohammed Ghouseuddin, R/o. H.No. 1-4-365, Bholakpur, Siddiqnagar, Musheerabad, Hyderabad-20, T.S. have Changed My Name as MOHAMMED RUKNUDDIN for all Records.
NT-96160

★I, TENATI SRINIVAS REDDY, S/o. Tenati Yadi Reddy, R/o. H.No. 19-59/203, Sitharam Colony, Kalyanpuri, Uppal, Medchal-Malkajgiri Dist.-039, T.S, Changed My Son Name from T ADARSH REDDY to TENATI ADARSH REDDY.
NT-319658

★I, SHOEB MOHAMMED, R/o. H.No. 8-2-603/B/29, Zehra Nagar, Road No. 10, Banjarahills, Hyd-500 034, T.S., Changed My Minor Child Name from "IBRAHIM to IBRAHIM MOHAMMED".
NT-319328

CHANGE OF NAME

★I, MOPURI AYASHA BEGUM, D/o. Mopuri Babaiah, R/o. Flat No. 401, Plot No. 931, Ayush Avenue, Ayyappa Society, Madhapur, Hyderabad. My Surname was wrongly mentioned in My Passport as DUDEKULA AYASHA BEGUM and My correct Surname is MOPURI AYASHA BEGUM for all Records purpose.
NT-324

★I, J.GRISHMA YADAV, D/o. Jala Sitaram Yadav, R/o. 30-642/4/1A, Flat No. 501, Santoshima Nagar, Neredmet, Malkajgiri, Hyderabad-56, TS., Changed My Name as MOGUDAMPALLY GRISHMA, W/o. Mogudampally Sandeep Kumar.
NT-319325

LOST

★I, KANKAMEDALA ANJANI KUMAR, S/o. Late K.Satish, R/o. H.No. 10-5-22/D, Flat-403, Royal Comfort Apts., Masab Tank, Hyderabad-28, T.S., have Lost My Sale Deed Doc.No. 7050/1984, SRO Serilingampally, while traveling at Kachiguda Railway Station on 7/1/2024. If found, plz. Contact: 9121784348.
NT-96153

★I, GADWAL VIJAYA LAXMI, W/o. Babi Reddy, R/o. H.No. 8-2-696/21/A, Banjarahills, Hyd-34, T.S. I have Lost My Original Sale Deed Link Document No. 2030/1992, Dated 20-06-1992, while shifting of My house on 20-12-2023. If any one found, please Call: 9030066666.
NT-Pasha

★I, ASHRAF KHANAM, Daughter of Akber Khan, R/o. 5-1-1/78, Sy.No. 78, Alkapur Township, Neknampur, RR Dist., T.S. I have Lost My Original Passport br. No. B5937857, while I was travelling shifting house, after My best efforts, I could not trace it. If anybody founds, Contact: 9291678327.
NT-319237

★I, BARAGADA RAMMOHAN RAO, R/o. Sri Laxmi Nivas, Plot No. 550, 551, Flat No. 202, Prashanthinagar, Vanasthalipuram, Hyd-500 070, TS., have Lost My Original Sale Deed Document No. 4340/2010, while house shifting. If found anyone, Call: 9866633353, 9849576678.
NT-319239

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ. 400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ. 75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మలక్‌పేట్, E.C.I.L. : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

సర్వస్వం అర్పించింది.. చివరికి!

బంజారాహిల్స్, జనవరి 10: పెళ్లి చేసుకుంటానంటూ యువతిని నమ్మించాడు. శారీరకంగా లోబర్చుకొని ఎనిమిదేళ్లుగా చిత్రహింసలకు గురిచేస్తున్నాడు. తాజాగా.. మరో యువతితో సంబంధం పెట్టుకున్న ఆ యువకుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. కోదాడకు చెందిన గంగినేని గణేశ్ (27) పదేళ్ల కిందట నగరానికి వచ్చి.. యూసుఫ్‌గూడలో ఉంటున్నాడు. ఎనిమిదేళ్ల కిందట అతడికి ఓ యువతి పరిచయమైంది. ప్రేమిస్తున్నానని ఆమెను నమ్మించి సన్నిహితంగా మెలిగిన గణేశ్.. ఆమెను గదికి తీసుకెళ్లి శారీరకంగా లోబర్చుకున్నాడు. ఆమె వద్ద నుంచి డబ్బులు తీసుకొని జల్సాలు చేశాడు. బాధిత యువతిని పెళ్లి చేసుకుంటానని, ఉద్యోగం వచ్చిన తర్వాత తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానంటూ నమ్మించాడు. అతడి మాటలు నమ్మిన యువతి సర్వస్వం అర్పించింది. ఆమె గర్భం దాల్చగా.. మూడుసార్లు అబార్షన్ చేయించాడు. ఇదిలా ఉండగా..

గంగినేని గణేశ్

ఆమె ఫోన్ పగలగొట్టారు. ఈ ఘటనపై బాధితురాలు రెండురోజుల కిందట జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. నేరం అంగీకరించాడు. అయితే, ఆమెను పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదని తేల్చి చెప్పాడు. బాధితురాలు బుధవారం మరో ఫిర్యాదును జూబ్లీహిల్స్ పోలీసులకు ఇచ్చింది. దీంతో గణేశ్‌తో పాటు ఇతర నిందితులపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రధాన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

రాజస్థాన్ నుంచి సిటీకి హెరాయిన్ స్మగ్లింగ్

బీ ఫార్మసీ విద్యార్థితో పాటు మైనర్ అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 10 (నమస్తే తెలంగాణ): రాజస్థాన్ నుంచి హెరాయిన్ తెచ్చి.. నగరంలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఒక వ్యక్తితో పాటు మరో జువైనల్‌ను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. వారివద్ద నుంచి రూ. 50 లక్షల విలువైన 80 గ్రాముల డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు బుధవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. రాజస్థాన్‌లోని జాలోర్ జిల్లాకు చెందిన అశోక్ కుమార్ హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్‌లో నివాసముంటూ బీ ఫార్మసీ చదువుతున్నాడు. అతడికి రాజస్థాన్‌కు చెందిన మరో బాలుడు స్నేహితుడిగా మారాడు. వీరిద్దరు డ్రగ్స్‌కు అలవాటు పడ్డారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయించాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌లో ఒక డ్రగ్ స్మగ్లర్‌ను కలిశారు. అతడి నుంచి రూ. 5 వేల నుంచి రూ. 6 వేలకు గ్రాము చొప్పున డ్రగ్ కొని, దానిని హైదరాబాద్‌లో రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు విక్రయించాలని ప్లాన్ చేశారు. రాజస్థాన్ నుంచి డ్రగ్స్‌ను ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో దుస్తుల చాటున రవాణా చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్బీనగర్ ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ బృందం, హయత్‌నగర్ పోలీసులతో కలిసి హయత్‌నగర్‌లోని సత్య పార్కింగ్ యార్డ్ వద్ద ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 80 గ్రాముల హెరాయిన్ దొరికింది. దీంతో ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్, మహేశ్వరం జోన్ల ఎస్ ఓటీ డీసీపీ కె.మురళీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ సీసీఎస్ పోలీసులకు సీపీ అభినందన

సిటీబ్యూరో: రాచకొండ పోలీసులు 48 గంటల్లో చైన్‌స్నాచింగ్ ఘటనను ఛేదించడంతో ఎల్బీనగర్ సీసీఎస్ పోలీసులను సీపీ సుధీర్‌బాబు బుధవారం అభినందించారు. ఎల్బీనగర్ జోన్‌లోని మంచాల్, నాగోల్‌లో జరిగిన స్నాచింగ్ ఘటనలను తక్కువ సమయంలో ఛేదించారని ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గోవర్ధన్ గిరి, విజయ్, రామకృష్ణ, రవికుమార్ త